ఘనంగా గణతంత్ర వేడుకలు

శేరిలింగంపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మియాపూర్ క్యాంపు కార్యాలయం సహా నియోజకవర్గంలోని ఆయా డివిజన్‌లలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జడ్సీ కార్యాలయంలో జడ్సీ స్నేహ శబరీష్, చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ వంశీకృష్ణ, ఆయా డివిజన్‌లలో కార్పొరేటర్లు, ప్రభుత్వ ప్రభుత్వేతర కార్యాలయాలు, విద్యాసంస్థలలో అధికారులు, అనధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డు మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్ రావు, పగడాల శిరీషాబాబూరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, జనవరి 26

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిల్ల కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయప్రాంగణంలో చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ జాతీయజెండాను ఆవిష్కరించగా, కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ సన్నశ్రీశైలంయాదవ్ జాతీయజెండాను ఆవిష్కరించారు.

మియాపూర్ క్యాంపు కార్యాలయంలో వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలలో జడ్సీ స్నేహ శబరీష్, డీసీ రజనీకాంత్‌రెడ్డి ఇతర అధికారులు

మియాపూర్ డివిజన్‌లో వేడుకలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

గచ్చిబౌలి డివిజన్‌లో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

మాదాపూర్‌లోని వార్డు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి వార్డు కార్యాలయంలో జాతీయజెండా అవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

మాదాపూర్‌లోని ఆదిత్యానగర్‌లో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

గండిమైసమ్మలోని దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ, కమిషనర్ సత్యనారాయణ, పాలకవర్గం సభ్యులు

గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ కళాశాలలో గణతంత్ర వేడుకల్లో సంస్థ డైరెక్టర్ రామేశ్వరరావు ఇతర ప్రముఖులు

గచ్చిబౌలిలోని మాదాపూర్ జోన్ డీసీపీ కార్యాలయ ఆవరణలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జెండా వందనం సమర్పిస్తున్న మాదాపూర్ డీసీపీ వినీత్, ఏడీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీ శ్రీనివాస్

చందానగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణలో డీసీ వంశీకృష్ణ

గచ్చిబౌలి డివిజన్ వార్డు కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇతర అధికారులు, నాయకులు

కుత్బుల్లాపూర్..

కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిల్ల కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, డీసీలు తదితరులు

కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ తదితరులు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లోని ఏనుగుల బొమ్మల చౌరస్తాలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రచారక్ బాలచెన్నారెడ్డి, డా.ఎంఆర్ఎస్ రాజు

75మీటర్ల పొడవైన జాతీయజెండాతో కవాతు నిర్వహిస్తున్న దుండిగల్‌లోని రెసోనెన్స్ కళాశాల విద్యార్థులు

కేపీహెచ్‌బీ కాలనీలోని విద్యుత్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న సీజీఎం ఆనంద్, జీఎం రామాంజనేయులు, డీఈ చక్రవర్తి, గరత్మంతరావు, ఏఈ శ్రీనివాస్, రామ్మోహన్ తదితరులు

కూకట్‌పల్లిలో..



కేపీహెచ్‌బీ కాలనీ మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పూలమాలతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రావు, శిలిషబాబూరావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కూకట్‌పల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో జడ్సీ అభిలాష అభినవ్, అధికారులు

బాలానగర్‌లో జెండావిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

ఫతేనగర్ వార్డు కార్యాలయం వద్ద జెండా విష్కరణ చేస్తున్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ తదితరులు

వివేకానందనగర్ డివిజన్‌లో గణతంత్ర వేడుకలలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

హైదర్‌నగర్ డివిజన్‌లో వేడుకలలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

చందానగర్‌లోని ముంబై ప్రధాన రహదారిలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

మూసాపేట వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్

మేడ్చల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జెండావిష్కరణలో హాజరైన టీడీఓ కిషన్ తదితరులు

ప్రశంసాపత్రాన్ని అందుకున్న మేడ్చల్ రవాణాశాఖ అధికారి కిషన్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా విభాగాల అత్యుత్తమ సేవలను అందించిన అధికారులను జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదిగా ప్రశంస పత్రాలను అందించారు. మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్ తన పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి కిషన్‌ను మోటర్ వెహికిల్స్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ రాజా, జిల్లా రవాణాశాఖ ఉద్యోగులు జి.రవి కుమార్, జి.మహేశ్, ఎల్.త్రివేణ్‌భాయ్, ఏఓ ప్రదీప్ రామకృష్ణతో పాటు ఉద్యోగులు, సిబ్బంది సన్మానించి అభినందించారు.

– కుత్బుల్లాపూర్, జనవరి26

కొండాపూర్ డివిజన్ పరిధిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్

రక్తదాన శిబిరం..

కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డులో గణతంత్ర వేడుకల సందర్భంగా శివగణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.శివారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు జితేందర్ లాల్, శంకర్, శ్రీను, జబ్బర్‌సింగ్, శ్రీధర్, వివేక్ అగర్వాల్ తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 26

అల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రాంగణంలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ సబీహాబేగం, బీఆర్ఎస్ పార్టీశ్రేణులు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

జగద్గిరిగుట్టలో కార్పొరేటర్ జగన్

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో రాష్ట్ర స్పోర్ట్స్ డైరెక్టర్, ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మి

హెల్మెట్ ధరించి.. ప్రాణాలను రక్షించుకోండి

అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

కుత్బుల్లాపూర్,జనవరి26: రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి తలకు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలకు రక్షణ కల్పించుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కొంపల్లిలోని శివశివాని కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ–హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణాలు చేయాలని కోరుతూ బైక్‌ర్యాలీతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ క్రాంతికుమార్

జగద్గిరిగుట్ట సీఐకి అభినందన..

గత ఏడాది పోలీస్‌స్టేషన్ పనితీరు, ఎన్నికల సమయంలో మెరుగైన విధినిర్వహణకుగాను జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ ప్రశంసాప్రతం పొందారు. మేడ్చల్ కలెక్టర్‌రేట్‌లో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో శుక్రవారం కలెక్టర్ గౌతమ్, మేడ్చల్ డీసీపీ నితికపంత్ ఆయనకు ప్రశంసాపత్రం అందించారు.

– జగద్గిరిగుట్ట, జనవరి26

సుభాష్‌నగర్ డివిజన్‌లో జెండావిష్కరణలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలతసురేశ్‌రెడ్డి తదితరులు

జేఎన్‌టీయూహెచ్‌లో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కట్టా నరసింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్

ఓల్డ్‌బోయిన్‌పల్లి వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ నర్సింహయాదవ్

రంగారెడ్డినగర్‌లో రిపబ్లిక్‌డే వేడుకల్లో కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం

విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్,జనవరి26: క్రీడా పోటీల నిర్వహణతో మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. దుండిగల్‌లో శుక్రవారం నిర్వహించిన రిపబ్లిక్ డే కప్ ట్వంటీ20 క్రికెట్‌పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాసుతో కలిసి విన్నర్, రన్నరప్ జట్లకు ట్రోఫీలతో పాటు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, జగద్గిరిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ వేణుయాదవ్, సూరారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

మాదాపూర్‌లోని శిల్పారామంలో 'నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో – గాంధీ బుణాకర్ మేళ' శుక్రవారం ప్రారంభమయింది. శిల్పారామం ప్రత్యేక అధికారి జీ కిషన్‌రావు మేళాను ప్రారంభించారు. మేళాలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. 80కి పైగా స్టాల్స్‌ని ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. మేళా ఫిబ్రవరి 8వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.

– కొండాపూర్, జనవరి 26

శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 26 : కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలో చెల్లుబోయిన రమేశ్, బొక్క బాలయోగి, మృత్యుంజయరావు, మీరాకుమార్, రాజాబాబుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షుడుగా చెల్లుబోయిన కొండల్ రావు, ప్రధాన కార్యదర్శిగా కుడిపూడి మోహన్‌రావు, కోశాధికారిగా బొక్కా రాంప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పితాని శ్రీనివాస్, వినయమూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యుదయానికి విజ్ఞాన్ కృషి : అక్కినేని అమల

మాదాపూర్, జనవరి 26: విజ్ఞాన్ వరల్డ్ వన్ పాఠశాల 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నటీ, జంతు హక్కుల పరిరక్షకురాలు అక్కినేని అమల విచ్చేసి విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ రాణిరుద్రమదేవితో కలిసి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేస్తు వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా విజ్ఞన్ విద్యాసంస్థలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

కనకదుర్గ దేవికి ప్రత్యేక పూజలు

ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గదేవి, కాళికాదేవి, శీతలాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆలయ పూజారీ దోర్భల కాశీనాథ్‌శర్మ ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చనలు, పసుపుబొట్టు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

– బాలానగర్, జనవరి 26